the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 26 పుటలు : 24 సెప్టెంబర్ - అక్టోబర్- నవంబర్ 2024



చిగురు

ఆకర్షణీయం | ఆహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

the timbaktu collective
life, we celebrate you



## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం,

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు,
మిళిత పిల్లలు

సంపాదకీయం :

దీక్ష , ఆర్.ధనుష్ ఆత్రేయ, మోక్షిత,
వై.హన్సిని , మహాలక్ష్మి, యామిని,
బి.లోహిత్ క్రిష్ణ , రాజేష్.



ముద్రణ: బి.ఎఫ్.ప్రింటర్స్, పెనుకొండ.

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

ప్రియమైన మిత్రులారా!
అందరికీ బాలల దినోత్సవం
శుభాకాంక్షలు.

## సంపాదకీయం

బాలల దినోత్సవం వచ్చెను
బాలలకు సంబరాలు తెచ్చెను

బడికి మేము వెళ్ళాము
నెహ్రూ గురించి చెప్పాము
ఆటల పాటలు పాడాము
బహుమతులు ఎన్నో గెలిచాము

నెహ్రూ కి మేమంటే ఇష్టము
మాకు నెహ్రూ అంటే ఇష్టము
మిఠాయిలెన్నో తిన్నాము
హాయిగా ఇంటికి వెళ్ళాము

బి లోహిత్ కృష్ణ. సి యామిని. ఎస్ తనిష్

కృతజ్ఞతలతో...
మీ సంపాదక బృందం.

ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే

the timbaktu collective
life, we celebrate you

# ఇది నా పుస్తకం


నా పేరు:........................................

తరగతి:.........................................

బాలల సంఘం:...............................

గ్రామం:........................................

మండలం:.....................................





ఆర్. మౌల్య శ్రీ , 7వ తరగతి
బొక్సం పల్లి, భూమాతా బాలల సంఘం

# ఇందులో


1. గుణింతాలతో కథ : ధనరాశులు................05
2. సూక్తులు – పొడుపు కథలు....................06
3. మేము రాసిన కథ: ప్రభావం...................07
4. గేయాలు.........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!.....................09
6. బాలసాహిత్యం................................10
7. జనరల్ నాలెడ్జ్: ..............................11
8. బాలల హక్కులు...............................12
9. బాలల హక్కులు:..............................13
10. ఆహారపు గొలుసు............................14
11. పాట.............................................15




ఇ. అభిరాం , 6వ తరగతి
కొత్తగేరి, రుద్రమదేవి బాలల సంఘం



జి. శరణ్య , 6వ తరగతి
కలికివాండ్ల పల్లి, అడవి బాలల సంఘం


12. కథకు బొమ్మ ....................................16
13. ఊహావిహారం మరియు కథ.................17
14. ఇంగ్లీష్ మరియు తెలుగు కథ...............18
15. లాజికల్ రీజనింగ్..........................19
16. ఇంగ్లీష్ – వింగ్లీష్..............................20
17. నేను గీసిన చిత్రం...........................21
18. నేను గీసిన చిత్రం...........................22
19. పర్యావరణం ( బాటనీ బాబాయి).........23
20. పిల్లల ఫోటోలు .......... ...................24


## సంపాదకీయం :

దీక్ష , ఓంనాథ్, ఆర్.ధనుష్ ఆత్రేయ, మోక్షిత, వై.హన్సిని , మహాలక్ష్మి, యామిని, బి.లోహిత్ క్రిష్ణ , రాజేష్.



పి.చంద్ర కళ, 7వ తరగతి
నారనాగేపల్లి, బాలల సంఘం

కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

ఆ — వు, కు, ట, న, డు

క — లం, లప, ఫం, లత, థలు


కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

రాగులు వాగులు

పాములు సాములు

ఆరికలు కోరికలు

పి పవన్,నాలుగో తరగతి,కళ్ళకుంట,
కే చైతన్య , ఐదవ తరగతి, లోచర్ల,
ప్రకృతి బడి,



## ధనరాశులు

పవన్, రమేష్ అనే యువకులు గంగాధర్ కుమారులు.

ఒకరోజు గంగాధర్ కొడుకులను పిలిచి,మన పొలంలో ధనరాశులు కలవు పోయి తీసుకోండి అని తెలిపారు.

పవన్, రమేష్ పొలంలో వెతికారు కానీ వారికి ఏమీ దొరకలేదు. వెంటనే ఆ పొలంలో గల రాగి పంటను కోసివేసి వెతికారు. కానీ వారికి ఏమీ దొరకలేదు.

అంతలో గంగాధర్ పొలం చేరుకొని వారి వైపు చూశాడు.

వారు కోపంతో ధనరాశులు ఏమి దొరకలేదు అని తెలిపారు.

గంగాధర్ నా కుమారులారా! మీరు కోసి వేసిన రాగి కంకులే ధనరాశులు అని తెలిపారు.

ఇక ఆ మాటలలోని విషయం తెలుసుకుని, రాగి కంకులు సంతకు తీసుకుపోయి, దానికి బదులుగా ధనం తీసుకుని హాయిగా జీవితం గడిపారు.

పొలంలో పనిచేయడం వలన ధనం సంపాదించుకోగలమని ఈ కథ నుండి గణేష్ తెలియజేశాడు.

1.నూరు చిలకలకు ఒకటే ముక్కు ఏమిటది ?

2.వెండి గొలుసులు వెయ్యడమే కానీ
తియ్యలేము ఏమిటవి ?

3 .నాకు ముగ్గురు సైనికులు వాళ్ళ
తిరుగుతూ ఉంటారు
నా విలువ తెలిసి నప్పుడు ఎలాంటి
వారైన బాధ పడతారు నేనెవరిని?

4.కళ్ళు లేవు కాని ఏడుస్తుంది కాళ్ళు లేవు కాని
నడుస్తుంది ఏమిటది?

5.అరచేతిలో అద్దం ఆరు నెలల యుద్ధం

యస్.దివ్య శ్రీ, కే.భార్గవి, యం.ప్రశాంత్,యం.వినయ్
పెనుగొండ మండల



జి.హర్షవర్ధన్ , 8వ తరగతి, కనుముక్కల



## పాట

కొమ్మమీద కోయిలమ్మ కూ కూ కూ
మందలోన మేక పిల్ల మే మే మే

కోడిని చూసి కోడి పిల్ల కోక్కరకో
పాల గిన్నె చూసి పిల్లిపిల్ల మ్యావ్ మ్యావ్

పెరటి లోన పిచ్చు కమ్మ కీచు కీచు కీచు
కడవ మీద కాకమ్మ కావు కావు కావు

కాకిని చూసి కుక్క పిల్ల బౌ బౌ బౌ
దొడ్డిలోన లేగ దూడ అంబా అంబా

కొలనులోన బాతు పిల్ల క్వాక్ క్వాక్
పుట్టలోన పాము పిల్ల బుస్ బుస్ బుస్

ఎస్. దీక్ష బాలగంగాధర్, తిలక్ బాలల సంఘం
పి. చంద్రశేఖర్ తినాలి, రామకృష్ణ బాలల సంఘం
జై. వర్షిని, నెహ్రూ బాలల సంఘం
కె. వర్షిత, చిలకా బాలల సంఘం

## సూక్తులు

1. మండిన కొవ్వొత్తి మరల రాదు గడిచిన
కాలం తిరిగి రాదు.

2. ముళ్ళ మధ్య ఉన్న గులాబి గాయపడదు
అలాగే సమస్యలు ఎన్ని ఉన్నా మనిషి ధైర్యాన్ని
కోల్పోకూడదు.

3. చెట్లు పెరిగే కొద్దీ దగ్గరవుతాయి కానీ మనుషులు
పెరిగే కొద్దీ దూరం అవుతా రు.

4. చేసిన మేలు మరచిపో పొందిన మేలు గుర్తుంచుకో.

5. శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస
అవుతుంది.

. సి .నందిని చిలుకా బాలల సంఘం గంగినేపల్లి

కింది వాటిని కలుపుతూ పదాలను రాద్దాం! కలపగా వచ్చిన పదాలను ఎక్కువ సార్లు చదువుదాం! ఈ పదాలు నోటికి వచ్చే వరకు పలుకుతూ,రాద్దాం!

న్న: అ, పె, మొ, సు, వె
- ________
- ________
- ________
- ________
- ________

సు: కా, మా, లా, పా, వా, దా
- ________
- ________
- ________
- ________
- ________
- ________

సు: బో, టా, బా, ఊ, నా, యే
- ________
- ________
- ________
- ________
- ________
- ________

రా: యి, జీ, ఖీ, ణి, గి
- ________
- ________
- ________
- ________
- ________



# ప్రభావం

అనగనగ ఒక గ్రామంలో సుమ, రమ అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. వాళ్ళు ఇద్దరూ మంచి స్నేహితులు, ఒకరికొకరు సహాయం చేసుకుంటూ కలిసి మెలిసి ఉండేవారు.

కొద్ది రోజులకు రమకి చదువులపై ఆసక్తి తగ్గి సోషల్ మీడియాలో ఎక్కువ సేపు గడపడం మొదలు పెట్టి కొన్ని రోజులకు తను కూడా తను చేసిన కామెడీ, డాన్స్ వీడియోలను పోస్ట్ చేయాలని అనుకుంది.

ఇక ఆలస్యం చేయకుండా వాళ్ళ నాన్నతో చదువుల కోసం అని ఒక ఫోన్ కొనిచ్చుకొని అందులో వీడియోస్ పోస్ట్ చేస్తూ వచ్చింది.

ఎక్కువ సమయం సోషల్ మీడియా తోనే గడపడం తన వీడియోస్‌కి వచ్చిన లైకులు, కామెంట్లను చూసి మురిసిపోతూ చదువును పూర్తిగా పక్కన పెట్టింది.

ఈ విషయం సుమకి తెలిసి, రమ దగ్గరికి వెళ్లి చూడు రమ ఈ సోషల్ మీడియాతో సంబంధం పెట్టుకొని ఇదే వ్యసనంగా మారితే చాలా ప్రమాదం వీటికి దూరంగా ఉండి చదువుల మీద దృష్టి పెడితే బాగుంటుంది అని చెప్పింది. దానికి రమ సరే అని చెప్పింది.

కానీ అప్పటి నుండి సుమతో మాట్లాడటం మానేసింది. ఆ తరవాత మళ్ళీ మొదలుపెట్టి వీడియోస్ పోస్ట్ చేస్తూ వచ్చింది. ఒక రోజు తను పోస్ట్ చేసిన వీడియోస్‌కి ఎవరో అసభ్యకరమైన కామెంట్స్ రాశారు.

ఆ కామెంట్స్‌ను చూసి తన స్నేహితులందరూ రమను హేళన చేస్తూ వచ్చారు. ఈ అవమానాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకుంది. దీంతో కుటుంబ సభ్యులు, తన స్నేహితులు ఎంతో బాధ పడ్డారు.

ఈ విషయం అందరికి తెలిసింది. ఒక రోజు వాళ్ళ టీచరు సోషల్ మీడియా ద్వార అవసరాలతో పాటు అనవసరమైనవి కూడా ఉన్నాయి.
సోషల్ మీడియా ఎక్కువ వాడడం వలన సమయం వృధా అవుతుంది మరియు వ్యసనంగా మారుతుంది.

ఈ మధ్య కాలంలో మోసాలు, బెదిరింపులు, వేదింపులు, ఆందోళన, డిప్రెషన్ వంటి వాటకి గురి కావలసి వస్తుంది. అవసరం ఉన్నంత వరకే సోషల్ మీడియాని వాడుకోవాలని తెలియజేశారు. ఆ రోజు నుండి పిల్లలందరూ తమ పోస్ట్ చేసిన వీడియోలను తొలగించి, చక్కగా చదువుకోవటం అలవాటు చేసుకున్నారు.

సుబ్రహ్మణ్యం , 8 వ తరగతి,
చంద్రాయుడు బాలల సంఘం , అక్కం పల్లి.

టి.వర్షిని, 5వ తరగతి,
ప్రకృతి బడి , టింబక్టు .


# ఉపాయం

అదిగదిగో పెద్ద చెట్టు
చెట్టుకిందుంది ఒక పుట్ట
పుట్టలో ఉంది నాగుపాము
చెట్టు పైనా కొంగల జంట

గూడు కట్టెను చెట్టు పైన
గుడ్లు పెట్టెను అందులోన
పుట్టలోని నాగుపాము
కొంగల గూడు చేరింది

గూడు చేరిన నాగుపాము
కొంగ గుడ్లను మింగింది
తిరిగి వచ్చిన కొంగల జంటా
గుడ్లులేక గోల్లుమనియే

నాగును ఏదో చెయాలంటూ
పిల్లలతో సల్లంగుండ
నాగును అంతం చేయాలంటూ
కొంగల జంట ఆలోచించే



పక్కనున్న ఏరు చేరి
చేపలనెన్నో పట్టుకొచ్చే
పొదదరి నుండి పుట్ట దాకా
చేపలనూ పడవేశాయి

చేపల వాసన పోదకూ చేరే
పొదలోనున్న ముంగీసొకటి
చేపలనన్నీ తింటూ వచ్చి
పుట్ట దరికి చేరింది

పుట్ట చేరినా ముంగీస
పుట్టనంతా తవ్వింది
పుట్టలోని నాగుపాము
బుస్సుమంటూ పైకిలేచే

పాముా ముంగీస కలబడెను
కస్సూబుస్సని కొట్లాడే
నాగుపాము చచ్చిపోయే
ముంగీసా పొదచేరే

ఇదియంతా చూస్తూ ఉండిన
కొంగల జంట సంతోసించే
మరియొకసారి గుడ్లుపెట్టి
పిల్లలతో జీవించే
ఆనందంగా జీవించే

హనుమంతప్ప,
టీచర్ , ప్రకృతి బడి.

మెరిసే చుక్కలు మాకిష్టం
నవ్వే పూలు మాకిష్టం
చుక్కల కన్నా పువ్వులు కన్నా
నాన్నమ్మ చెప్పేకథలు మాకిష్టం


పావురం అంటే మాకిష్టం
పాటలంటే మాకిష్టం
పావురం కన్నా పాటలు కన్నా
పచ్చని చేనులు మాకిష్టం

బడి అంటే మాకిష్టం
బంతి అంటే మాకిష్టం
బడి కన్నా బంతి కన్నా
బఠానీలు అంటే మాకిష్టం

మల్లెపూలు అంటే మాకిష్టం
మామిడిపండు అంటే మాకిష్టం
మల్లెపూల కన్నా మామిడి కన్నా
మా ఊరు అంటే మాకిష్టం

రామగిరి మండలం, శ్రీ పెద్దమ్మ తల్లి బాలల సంఘం ,పి కొత్తపల్లి
ఎన్. హితేంద్ర , హెచ్. ప్రణీత్ . జె.పవన్, జె.లక్ష్మి , హెచ్. పల్లవి

కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!



# పదవినోదం

| | | | | |
|---|---|---|---|---|
| 1 ప్ర | | | 6 | 7 |
| | ■ | 2 | | గు |
| 3 | 8 బు | ■ | వు | ■ |
| ■ | 4 | 9 | ■ | 10 స |
| 5 | | న | | |

## ఆధారాలు

**అడ్డం :**

1.ఒక పాటశాల పేరు

2.చాటు

3.జ్ఞానము తిరగబడిన

4.లక్ష్మి

5.యుద్ధ ప్రదేశం

**నిలువు:**

1.పేరు పొందడం

6.బరువు

7.తిరగబడిన ఆలయం

8.పంకం

9.నీది, నాది , కూడా

10.అర్ధ

ఈ కింది అక్షరాలతో వీలైనన్ని అర్థవంతమైన పదాలు రాయండి.

S

H N

W O

__________ __________

__________ __________

__________ __________

__________ __________

__________ __________

__________ __________

__________



సహకారం:
ఎన్.లక్ష్మి ,టింబక్టు

## పాడుకుందాం!





### మేమేలే బాలలం

మేమేలే బాలలం
మాదేలే ఈతరం
ప్రశ్నలెన్నో అడుగుతాం
పరిశోధన చేసేస్తాం " మేమేలే "

ఆటలైన అల్లరైన
అలవోకగా చేసేస్తాం
పాటలైన పాఠ్య మైన
ఇష్టంగా నేర్చేస్తాం " మేమేలే "

కులంమతం లేదు మాకు
కలసి మెలసి సాగుతాం
అలకలైన గొడవలైన
ఆటలాగే భావిస్తాం " మేమేలే "
కట్టుబొట్టు వేరైన
మేమంతా బాలలమే
ఉరువాడ ఏదైన
మేమంతా బాలలమే " మేమేలే "

వై. రామన్న, చిగురు టీం.

## గేయం



కాకమ్మ నలుపు కళ్ళకాటుకు నలుపు
నా జడ నలుపు నేను రాసే పలక నలుపు

నేరేడు పళ్ళు నలుపు కోకిల నలుపు
చీకటి నలుపు కుండలు నలుపు

కాగితం తెలుపు పంచదార తెలుపు
పాలు పెరుగు తెలుపు పావురం తెలుపు

సున్నం తెలుపు అన్నం తెలుపు
జాజి పువ్వు తెలుపు అమ్మ మనసు తెలుపు



చంద్రశేఖర్, తెనాలి రామకృష్ణ బాలల సంఘం
జై .వర్షిని, నెహ్రూ బాలల సంఘం, కే. వర్షిత, చిలకా బాలల సంఘం
ఎస్ . దీక్ష బాలగంగాధర్ తిలక్ బాలల సంఘం

1. ఎక్కువ జీవిత కాలం కలిగిన జంతువు ఏది.
2. వరంగల్ కి మరో పేరు ఏమిటి?
3. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఋతుపవనాలు మొదటగా వస్తాయి?
4. శ్రీశైలం వంతెన ఏ నదిపై నిర్మించారు?
5. భారతదేశంలో గల అత్యంత పెద్ద నది ఏది?
6. ప్రపంచంలో పొగాకును పూర్తిగా నిషేధించిన మొదటి దేశం ఏది?
7. ప్రపంచంలో అతి చిన్న దేశం ఏది?
8. ప్రపంచంలో గల అతి పెద్ద దేశం ఏది?
9. జ్ఞానపీఠ అవార్డు ఏ రంగానికి చెందిన వారికి ఇస్తారు?
10. మొదటి నోబెల్ బహుమతి పొందిన భారతీయుడు ఎవరు?

డి పల్లవి కుందేలు బాలల సంఘం . రొద్దం.
కే. జ్ఞాపిక. చిరుత బాలల సంఘం. పెనుకొండ

1.తాబేలు 2. ఓరుగల్లు 3.కేరళ 4. కృష్ణా నది
5. గంగా నది 6. భూటాన్ 7.వాటికన్ సిటీ
8.రష్యా 9. సాహిత్యం 10.రవీంద్రనాథ్ ఠాగూర్

జనరల్ నాలెడ్జ్ తెలుసుకుందాం! నేర్చుకుందాం!
జీవనాన్ని సులభతరం చేసుకుందాం!

# తెలుసుకుందాం ..

## ఏ హెల్మెట్ ఎవరికి?

1. పసుపు-కార్మికులు వర్కర్లు
2. బూడిద రంగు-సందర్శకులు
3. ఎరుపు-ఫైర్ ఫైటర్స్
4. నీలి రంగు-ఎలక్ట్రీషియన్స్, టెక్నికల్ ఆపరేటర్స్
5. ఆకుపచ్చ-రక్షణ సిబ్బంది
6. తెలుపు-మేనేజర్స్ ,ఇంజనీర్లు సూపర్వైజర్స్
7. బూడిద రంగు-సందర్శకులు
8. గులాబి రంగు-మహిళా సిబ్బంది

హెచ్. యామిని. గుట్టూరు.
పులి బాలల సంఘం



# రెండో శనివారం సెలవెందుకు ...??





పిల్లలూ !

మీకు రెండోవ శనివారం సెలవు ఎందుకు ఇస్తారో ఎప్పుడైనా ఆలోచించారా ? బహుశా ఆలోచించి ఉండరు కదూ ! ఇప్పుడు మనం తెలుసుకుందాం.

19వ శతాబ్దంలో ఒక బ్రిటీష్ అధికారికి ఒక అసిస్టెంట్ ఉండేవాడు. అతను సెలవుల్లో మాత్రమే తన వృద్ధ తల్లిదండ్రులను కలిసేందుకు స్వగ్రామానికి వెళ్లేవాడు.

కొన్ని రోజులకు అది కూడ కుదిరేది కాదట. దీంతో అతని తల్లిదండ్రులే కొడుకును చూసేందుకు వచ్చారు.

ఈ విషయం తెలుసుకున్న బ్రిటీష్ అధికారి ప్రతి నెలలో రెండవ శనివారం స్వగృహానికి వెళ్ళడానికి సెలవు ఇచ్చాడట, దీంతో అప్పటి నుంచి బ్రిటీష్ ప్రభుత్వం అధికారికంగా సెలవు ఇవ్వడం ప్రారంబించింది.

స్వాతంత్రం తరువాత భారతదేశం ఈ సెలవును అనుసరిస్తూ వస్తోంది.

భారతదేశంతో పాటు అనేక దేశాలలో ప్రతి రెండవ శనివారం బ్యాంకులకు, ప్రభుత్వ కార్యాలయాలకు, కొన్ని ప్రైవేటు కంపెనీలకు సెలవు ఉంది.



అలివేలమ్మ ,
సి.ఆర్.సి-
చెన్నేకొత్త పల్లి ,
చిగురు

## సైన్స్ ప్రయోగం

### ఇంట్లోకి దోమలు రాకుండా నివారించడం ఎలా ?

ముందుగా కట్టే బొగ్గును తీసుకొని, మెత్తగా పొడిచేసుకొని, ఆ పొడిలో తగినంత పసుపు, గంధం కొద్దిగా, కర్పూరం తీసుకొని, అన్నీ కలిపి ముద్దగా చేసి మనకు కావలసిన ఆకారాలలో తాయారు చేసుకోవాలి.

తరువాత ఎండలో ఆరబెట్టుకొని సాయంత్రం పూట గుమ్మం దగ్గర వెలిగించు కుంటే ఎలాంటి దోమలు రావు.

పసుపు, గంధం నుండి వచ్చే పొగ ఎంతో మేలు చేస్తుంది. ఎలాంటి హాని కలగదు . బయట దొరికే జెట్ కాయిల్ నుంచి వచ్చే పొగ ఎంతో హానికరం.

సహజ సిద్ధంగా తయారు చేసుకొని వాడుకుంటే ఎలాంటి హాని కలగదు . దీనిని తయారుచేసుకొని, మీ ఇళ్ళలో వాడుకొని ఆరోగ్యంగా ఉంటారు కదూ !

CYRC , పిల్లలు

# బాలల హక్కులు



యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్ ప్రకారం చిన్నారుల (బాలల ) హక్కులు: హక్కులను ప్రధానంగా 4 భాగాలుగా చేసినారు.అవి :

1. జీవించే హక్కు
2. అభివృద్ధి హక్కు
3. రక్షణ హక్కు
4. పాల్గొనే హక్కు



## 1. జీవించే హక్కు

జీవించే హక్కు అనేది ప్రతి చిన్నారికి ఉన్న ముఖ్యమైన హక్కు. దీని అర్థం ఏమిటంటే ప్రతి ఒక్క చిన్నారి ఆరోగ్యంగా ఉండాలి, సరైన ఆహారం తినాలి, మంచినీరు తాగాలి, మరియు మంచి వాతావరణంలో జీవించాలి.

వివరణ:

1. ఆహారం: నీకు ప్రతి రోజూ భోజనం అవసరం కదా? పప్పు, అన్నం, పాలు ఇవన్నీ తింటేనే నీకు బలం వస్తుంది. ఆహారం అందరికీ దొరకాలి, లేకుంటే మనం బతకలేం.
2. నీరు: నీకు దాహం వేస్తే నీళ్ళు తాగుతావు కదా? నీరు లేకుంటే మనం బతకలేం. అందరికీ త్రాగు నీరు ఉండాలి.
3. ఆరోగ్యం: నీకు జ్వరం లేదా దగ్గు వచ్చినప్పుడు తల్లి నిన్ను డాక్టర్ దగ్గరకు తీసుకెళ్తుంది కదా? ప్రతి పిల్లవాడికి మంచి వైద్యం దొరకాలి, లేకుంటే మనం బతకలేం.
4. బతకడం కోసం అవసరమైన వాతావరణం:

నువ్వు ఇల్లు లేకుండా బయట ఉంటే ఎప్పుడూ భయంగా అనిపిస్తుంది కదా? పిల్లలకు ఇల్లు, మంచిపోషణ, మరియు ఆడుకునే సురక్షితమైన స్థలం ఉండాలి.



## 2.అభివృద్ధి హక్కు

అభివృద్ధి హక్కు అంటే పిల్లలు బాగా పెరిగి, వారి శారీరక, మానసిక, బుద్ధి, సామాజిక అభివృద్ధి పొందటానికి అవసరమైన సహాయం అందించటం. పిల్లల మనసు, శరీరం, మరియు జీవితమంతా మంచి దిశగా అభివృద్ధి చెందాలి.

వివరణ:

1. విద్య:నువ్వు పాఠశాలకు వెళ్తావు కదా? అక్కడ కొత్త విషయాలు నేర్చుకుంటావు. చదవడం, లెక్కలు చేయడం, మరియు ఆటలు ఆడటం నీ అభివృద్ధి కోసం అవసరం.

ప్రతి చిన్నారికి స్కూల్ వెళ్లే అవకాశం ఉండాలి.

2. ఆడుకోవడం: నువ్వు రోజూ నీ స్నేహితులతో ఆడుకుంటావు కదా? ఆటలతో నీ శరీరం బలంగా ఉంటుంది, మనసు సంతోషంగా ఉంటుంది.

పిల్లలకు ఆడుకునే సమయం మరియు ప్రదేశం ఉండాలి.

3. నూతన విషయాలు నేర్చుకోవడం:

నీకు కథలు చెప్పడం, వినడం లేదా డ్రాయింగ్ చేయడం ఇష్టమా? ఇవన్నీ నీ బుద్ధిని పెంచే పనులు. ప్రతి పిల్లవాడికి నూతన విషయాలు తెలుసుకునే అవకాశం ఉండాలి.

4. ఆరోగ్యంగా ఎదగడం: ఆరోగ్యకరమైన ఆహారం తినడం, మంచి నీరు తాగడం, సరైన వైద్యం పొందడం పిల్లల శరీరాభివృద్ధి కోసం అవసరం.





## 3.రక్షణ హక్కు

రక్షణ పొందే హక్కు అనేది పిల్లల్ని హానికరమైన పరిస్థితుల నుంచి రక్షించడం.అంటే హింస, అన్యాయం, దుర్వినియోగం, ప్రమాదాల నుంచి పిల్లల్ని కాపాడాలి.

ఈ హక్కు పిల్లలు సురక్షితంగా జీవించేందుకు బలంగా నిలబడుతుంది.



వివరణ:

1. ప్రమాదాల నుంచి రక్షణ:

నువ్వు రోడ్డుపై ఆడుకుంటే ప్రమాదం జరుగుతుందేమో అని అమ్మ చెప్తుంది కదా? ఇది నీ రక్షణ హక్కు. పెద్దలు నిన్ను ఎల్లప్పుడూ సురక్షితంగా ఉంచాలని చూసే బాధ్యత ఉంది.

2. హింస నుంచి రక్షణ:

ఎవరైనా నిన్ను బాధపెట్టడానికి ప్రయత్నిస్తే, అది తప్పు. ఎవరూ నిన్ను హింసించకూడదు. ఈ హక్కు ప్రకారం పెద్దలు నిన్ను ఎప్పుడూ కాపాడాలి.

3. చెడు పనుల నుంచి రక్షణ:

చిన్నపిల్లలతో శ్రమ చేయించడం లేదా వారికి తగని పనులు చేయించడం తప్పు. నువ్వు చదువు, ఆటలపై దృష్టి పెట్టాలి.

4. సురక్షితమైన జీవన వాతావరణం:

నీకు ఇంట్లో, స్కూల్లో, లేదా బయట ఎక్కడైనా భయమేమీ ఉండకూడదు. ఇది నీ హక్కు.

ఉదాహరణలు:

1. రోడ్డు రక్షణ: నువ్వు రోడ్డుపై వెళ్లేటప్పుడు అమ్మ లేదా నాన్న నీ చేతిని పట్టుకుంటారు కదా? ఇది నీ రక్షణ హక్కు.

2. పాఠశాలలో రక్షణ:స్కూల్లో టీచర్లు నిన్ను ఎవరూ హింసించకుండా చూసుకుంటారు. ఇది నీకు సురక్షిత వాతావరణం.

3. కుటుంబం సహాయం:ఎవరైనా చిన్నపిల్లలను దుర్వినియోగం చేయాలని చూస్తే, వాళ్లను పోలీసులకి సమాచారం ఇస్తారు.

4. ఆట సమయంలో రక్షణ: ఆడుకునే ప్రదేశం సురక్షితంగా లేకుంటే పిల్లలకి ప్రమాదం కలగొచ్చు. అందుకే పిల్లలకి మంచి ప్రదేశాల్లో ఆడుకునే అవకాశం కల్పించాలి.




## 4.పాల్గొనే హక్కు (భాగస్వామి హక్కు )

భాగస్వామి హక్కు అంటే పిల్లల అభిప్రాయాలను గౌరవించడంతో పాటు, వారి జీవితానికి సంబంధించిన నిర్ణయాల్లో వాళ్లను భాగస్వాములను చేయడం.

పిల్లలకి మాట్లాడే స్వేచ్ఛ ఉండాలి, వాళ్ల అభిప్రాయాలను చెబుతూ, తమ అవసరాలు, ఇష్టాలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలి.

వివరణ:

1. నువ్వు మాట్లాడగలగడం:

నీకు కొత్త బొమ్మ కావాలని అనిపిస్తే, నువ్వు అమ్మకు చెబుతావు కదా? నీ మాట వినడం మరియు దానికి స్పందించడం నీ హక్కు.

2. జీవితానికి సంబంధించిన విషయాల్లో నిన్ను అడగడం:

మీ పాఠశాల ఫీల్డ్ ట్రిప్ కోసం ఎక్కడికి వెళ్లాలనుకుంటావు అని టీచర్ అడిగితే, నువ్వు చెప్పడం భాగస్వామి హక్కు.

3. గేమ్స్ ఆడేటప్పుడు నిర్ణయం తీసుకోవడం:

నువ్వు నీ స్నేహితులతో ఆడేటప్పుడు, ఏ ఆట ఆడాలో నువ్వు కూడా చెప్పగలుగుతావు. అది నీ హక్కు.

ఉదాహరణలు:

1. కుటుంబ నిర్ణయాల్లో భాగస్వామ్యం:

మీ కుటుంబం పండగ కోసం ఏ డిశ్ చేయాలని నిర్ణయించేటప్పుడు, నీకు ఇష్టమైనది ఏమిటి అని అడగడం.

2. పాఠశాల అభిప్రాయాలు:

స్కూల్లో క్లాస్ డెకరేషన్ కోసం పిల్లల అభిప్రాయాలు తీసుకోవడం.

3. ఆటల్లో భాగస్వామ్యం:

స్నేహితులతో ఏ ఆట ఆడాలో ఆడుకునే ముందే అందరూ చర్చించడం.

4. స్వేచ్ఛగా మాట్లాడడం:

నీకు ఏది సరైనది అని అనిపిస్తే, తల్లిదండ్రులకి చెప్పగలగడం.

పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడగలగడం, మరియు వారికి సంబంధించిన విషయాల్లో వారి అభిప్రాయాలు చెప్పే అవకాశం పొందడం చాలా ముఖ్యం.







# ఆహార గొలుసు

ఒక జీవి మరొక జీవి మీద ఆహారం కోసం ఆధారపడి ఉంటుంది. ఆహారం ప్రతి జీవికి చాలా ముఖ్యమైనది, ఆహారం తీసుకోవడం ద్వారా తను శక్తిని పొందుతుంది.
ఈ పద్ధతిని ఆహార గొలుసు అంటారు.





ఉదాహరణ:



ఈ చిత్రాన్ని చూస్తే ఈ చిత్రంలో ఉన్న అన్ని జంతువులు కూడా ఒక దాని మీద ఒకటి ఆహారం కోసం ఆధారపడి ఉన్నాయి.

## ఆహార గొలుసు ప్రాధాన్యత ఏంటి?

పర్యావరణ సమతుల్యతలో ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఆహార గొలుసులో ప్రతి జీవి భాగమై ఉంటుంది ఒక జీవి ఎక్కువ ఉన్న లేదా ఆ జీవి తక్కువ ఉన్న అప్పుడు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది . మూడు విధాలుగా మన చుట్టూ ఆహారం తీసుకునే జీవులు ఉన్నాయి.




1. శాకాహారి: జింక.
2. మాంసాహారి: చిరుత.
3. సర్వభక్షకులు: మనిషి.

ఆహార గొలుసులోని మూడు భాగాలు:

1. ఉత్పత్తిదారులు: ఉదాహరణకు చెట్టు తనకు కావలసిన ఆహారాన్ని కిరణజన్య సంయోగ క్రియ ద్వారా తానే తయారు చేసుకుంటుంది.

2. వినియోగదారులు: మొక్కలు లేదా ఇతర జీవులను ఆహారంగా తీసుకునే వారిని వినియోగదారులు అంటారు.

3. డికంపోజర్స్ : చనిపోయిన జీవులను కుళ్ళిపోయేలా చేసే బ్యాక్టీరియా, శిలీంధ్రాలు.



'క్క' ఒత్తు పదాలను నేర్చుకుందాం!

కో — న, యిల, లాటం, కిల, తి

కో — క, రలు, పం, మలి, వెల.

కింది పదాలను గీతలో తగిన విధంగా రాద్దాం.

ఆహారం విహారం

వికారం కారం

సి.నిహిత, నాలుగో తరగతి,
ప్రకృతి బడి , టింబక్టు

# పాట

ఎవరమ్మా.. ఎవరమ్మా ..
నేనే నమ్మా చిలకమ్మా
ఎక్కడికమ్మ వెళుతున్నావ్
ప్రకృతి బడికి వెళుతున్న

ఎందుకోసం వెళుతున్నావ్
చదువుల కోసం వెళుతున్న
మంచిగా బడికి వెళ్ళమ్మ
చదువులు చక్కగా చదువు అమ్మ

తెలుగు భాషను నేర్వమ్మ
తెలుగు వెలుగులు నింపమ్మ
ఇంగ్లీష్ భాషను నేర్వమ్మ
ఇంకా బయట గెలవమ్మ

ఆటలు బాగా ఆడమ్మ
ఆరోగ్యంగా ఉండమ్మ
పాటలు బాగా పాడమ్మ
పాటలు బాగా నేర్వమ్మ

గురువుల మాట వినవమ్మ
విలువలు బాగా పొందమ్మ
ఆనందంగా ఉండమ్మ
అమ్మ నాన్న మెచ్చెదరు



పి. నవ్య శ్రీ , ఐదో తరగతి , ప్రకృతి బడి

the timbaktu collective
life, we celebrate you

## పకపక ఇకఇక

హాయ్ బ్రో! ఏం చేస్తున్నావ్ ?
ఏం లేదు బ్రో ఖాళీగా కూర్చుని ఆక్సిజన్ నుంచి కార్బన్ డయాక్సైడ్ తయారు చేస్తున్న
ఓ మై గాడ్ ! అదెలా సాధ్యం?
ఏముంది ఊపిరి పీల్చి వదులుతున్న
హ..హ..హ...

టి. ప్రవల్లిక ,గుట్టూరు,
మదర్ తెరిసా బాలల సంఘం

## పొడుపు కథ గేయం

నేనెవరిని నేనెవరిని
నేనుంటాను ఆకాశంలో
రాత్రిలోన ఇస్తాను వెలుగును

అమ్మ చంకలో పాపాయికి
నన్నుచూపి పెడుతుంది గోరుముద్ద
పక్షం రోజులు పెరుగుతాను
పక్షం రోజు తగ్గుతాను

నన్ను ఆధారంగా చూస్తారు
వ్యవసాయం చేస్తారు

నాతోనే పోల్చుతారు
అందమైన వారందరినీ
అందరూ చెబుతారు కథలు
నాలో అవ్వ చెప్పింది అంటారు
నేను ఎవరిని నేను ఎవరిని
నువ్వే నువ్వే వెన్నెల రాజువి
నువ్వే చందమామవు

బాల మహేందర్, బి గౌతమి ,
ఇందుప్రియ, టి.లలిత

## కథకు బొమ్మలు గీయండి.

కింది కథ చదివి, కథకు అనుగుణంగా మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!

### మామిడి చెట్టు

ఒక ఊరిలో రాజు, చందు అనే అన్నదమ్ములు ఉండేవారు. వీరు చాల పేదవాళ్ళు కనుక ఇబ్బందులు పడుతుండేవాడు. ఇది చూసి దేవుడు ప్రత్యక్షమై వారికి ఒక మామిడి చెట్టు ప్రసాదించాడు. అది మరుసటి రోజుకల్లా మహావృక్షంగా తయారయి మామిడి పండ్లు కాయడంతో అన్నదములు సంతోషంతో వాటిని కోసుకొని అమ్మి వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తూ ఉన్నారు. ఇలా కొద్ది రోజులు అయ్యేసరికి వారికి బాగా సంపాదన పెరిగి సుఖంగా కొంతకాలం గడుపుతుండగా ఒకరోజు ఒక బిచ్చగాడు వచ్చి ఆ చెట్టు కింద విశ్రాంతి తీసుకుంటున్నాడు.

అది గమనించిన రాజు ఆ భిక్షగాడిని తిట్టి అక్కడినుండి వెళ్లి పొమ్మన్నాడు అ బిక్షగాడు వెళ్లి పోయాడు .ఆ మరుసటి రోజు నుండే మామిడి కాయలు కాయడం ఆగిపోయింది .

చందు ఎందుకు అకస్మాత్తుగా కాయలు కాయడం లేదు అనే విషయాన్నీ తెలుసుకొని చూడు అన్నయ్యా! నీస్వార్థం , ఇతరులకు సహాయం చేసే గుణం లేకపోవడం వల్లే ఇలా జరిగింది అని ,ఇంత అహంకారం పనికి రాదు అని తెలియజేసాడు

రాజు తను చేసిన తప్పును తెలుసుకొని, బిక్షగాడిని తీసుకువచ్చి మామిడి చెట్టుకింద విశ్రాంతి తీసుకోమని చెప్పి ఇంకెప్పుడు నిన్ను అలా పంపించను అని చెప్పాడు ఆరోజు నుంచే అ చెట్టు మామిడికాయలు కాయడం ప్రారంబించింది .దీంతో తమ తప్పును తెలుసుకొన్న అన్నదమ్ములు ఇద్దరు అచెట్టులోని తియ్యటి మామిడి పండ్లు ఊరిలో వారందరు ఇచ్చి సంతోష పెట్టేవారు.

బి .కల్పన, పేరూరు గులాబిబాలలసంఘం



# తెలివి తక్కువ కుందేలు

అనగనగా ఒక అడవిలో ఒక కుందేలు నివసిస్తూ ఉండేది. దానికి నక్కను చూస్తే చాల భయంగా అనిపించేది. ఎలాగైనా నక్క నన్ను చూసి భయపడాలని ఆలోచించ సాగింది.

ఒక రోజు దానికి ఒక ఉపాయం తోచింది. కొంగ దగ్గరికి వెళ్లి నువ్వు కట్టుడు పళ్ళు కడతావంట కదా నాకు భయంకరంగా ఉండే పెద్ద కోరలాంటి దంతాలు కట్టి అని అడిగింది,దానికి కొంగ నీ పళ్లన్నీ భాగానే ఉన్నాయే అన్నది భాగలేవని కాదు నాకు ఇంకా పొడుగైన కోరలు  సింహం కోరల్లాంటివి కావాలి అన్నది కుందేలు.

దేనికి అని కొంగ అడిగింది. నక్కను భయపెట్టడానికి దానితో వేగలేకున్నాను. దాన్ని  చూసినప్పుడల్లా పారిపోవలసి వస్తున్నది. నువ్వు పొడగైన కోరలు కడితే అవి చూసి నక్క పారిపోవాలి అన్నది కొంగ తనలో తానూ నవ్వుకొని ఇ భయంకరమైన కోరలు అమర్చింది.

కుందేలు అద్దంలో చూసుకొని కొంగ అద్భుతంగా కోరలు అమర్చింది ఈ దెబ్బతో నక్క నన్ను చూసి పారిపోతుందని, నక్కను వెతుక్కుంటు బయలుదేరింది. కొద్ది దూరం వెళ్లగానే ఒక పొద చాటున నక్క కనిపించింది.

కుందేలు బెదురుకొని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని కొంగ దగ్గరికి పరిగెత్తుకుంటూ వచ్చి,  అన్నా! ఈ కోరలు తీసేసి ఇంతకన్న భయంకరంగా ఉండేవి ఎవైన అమర్చగలవా అని అడిగింది. అప్పుడు కొంగ మార్చవలసింది నీ దంతాలు కాదు నీ పిరికి గుండె, దాన్ని తీసేసి గట్టి గుండె అమర్చినప్పుడు గాని నీ సమస్య తీరదు అన్నది. దాంతో కుందేలు తను చేసిన పనికిమాలిన పని తెలుసుకొని గుండె ధైర్యంతో బతకాలి. కాని కట్టుడు పళ్ళుపెట్టుకోవడం , వేషాలు మార్చడం లాంటివి చేయకూడదు అని తెలుసుకొంది.

అలివేలమ్మ , చిరుగు టీం.

## బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.



- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -



- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -




# ఆర్ట్ క్లాస్‌లో కంగారు
# Kangaroo in an art class

In a school in Australia, a Kangaroo joined an art class.
ఆస్ట్రేలియాలోని ఒక బడిలో ఒక కంగారూ ఆర్ట్ క్లాస్‌లో చేరింది.

His name was Pike and he was interested in drawing.
అతని పేరు పైక్ మరియు అతను డ్రాయింగ్‌లో ఆసక్తిని కలిగి ఉన్నాడు.

One day Pike was in his class and a zebra was sitting next to him.
ఒక రోజు పైక్ తన క్లాస్‌లో ఉన్నాడు మరియు అతని పక్కన ఒక జీబ్రా కూర్చుని ఉంది.

Pike drew a turtle and painted it brown.
పైక్ ఒక తాబేలును గీసాడు మరియు గోధుమ రంగులో పెయింట్ చేశాడు.

Then a sea for turtle. Then zebra told Pike to draw a vulture.
అప్పుడు తాబేలు కోసం ఒక సముద్రం. తరువాత జీబ్రా రాబందును గీయమని పైక్‌కి చెప్పింది.

Pike did not know how to draw vulture. It looked like an Emu.
రాబందును ఎలా గీయాలో పైక్‌కి తెలియదు. అది ఈములా కనిపించింది.

The Emu got very angry at the zebra because he laughed and called him emu-vulture.
ఈము జీబ్రాపై చాలా కోపంగా ఉంది. ఎందుకంటే అతను నవ్వుతూ మరియు అతన్ని ఈము-రాబందు అని పిలిచాడు.

He called him Emulture. Pike was happy and showed his Emulture to everyone.
అతన్ని ఎమల్చర్ అని పిలిచాడు. పైక్ సంతోషించి అందరికి తన ఎమల్చర్ చూపించాడు.

He became very famous. A new species evolved in the art class called Emulture.
దీనితో పైక్ చాలా ఫేమస్ అయ్యాడు. ఎమల్చర్ అనే కొత్త జాతి ఆర్ట్ క్లాస్‌లో ఉద్భవించింది



మయన్
Mayan
Bengaluru

the timbaktu collective
life, we celebrate you

కింది లాజికల్ రీజనింగ్ చదివి, ఆలోచించి సరైన దానిని ఎంపిక చేద్దాం!
మీకు తెలియని వాటిని అడిగి తెలుసుకుందాం, అలానే వదిలేయకూడదు.



Logical Reasoning

# లాజికల్ రీజనింగ్

కింది సమస్యలకు ఒకదానితో ఒకదానికి లాజికల్ సంబంధం ఉంటుంది. దాని ఆధారంగా తెలివితేటలు వాడి సమాధానాలు రాయడం.

(అ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) పుస్తకం (ఆ) కాగితం
(ఇ) పలక (ఈ) బలపం

(ఆ). 15, 30, 45, 60, ______ , 90 సిరీస్ ను పూర్తి చేయండి.
(అ) 65 (ఆ) 70 (ఇ) 75 (ఈ) 80

(ఇ). మూడంకెల మిక్కిలి పెద్ద సంఖ్యకు తరువాత వచ్చు సంఖ్య?
(అ) 100 (ఆ) 999
(ఇ) 1000 (ఈ) 1001

(ఈ). 'ధన్యవాదాలు' అంటే ______
(అ) ఉన్నతం (ఆ) దుఃఖం
(ఇ) కష్టం (ఈ) కృతజ్ఞత

(ఉ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) తాబేలు (ఆ) పిల్లి
(ఇ) చేప (ఈ) కప్ప

(ఊ) కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) ఫేస్బుక్ (ఆ) ఇన్స్టాగ్రాం
(ఇ) కెమెరా (ఈ) యూట్యూబ్

(ఎ). ZY2, XW4, ______ , Ts8 సిరీస్‌ను పూర్తి చేయండి.
(అ) VU6 (ఆ) AB7 (ఇ) CD8 (ఈ) GH9

(ఏ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) ఫ్యాను (ఆ) కూలర్ (ఇ) ఏసీ (ఈ) విసనపకర్ర

(ఐ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) Oreo (ఆ) Parle-G
(ఇ) Good day (ఈ) Mari Gold

(ఒ). 2, ______ 5, 7,9, 11 సిరీస్ ను పూర్తి చేయండి.
(అ) 3 (ఆ) 4 (ఇ) 6 (ఈ) 8

(ఓ). 5349 సంఖ్యను విస్తరించి రాయగా......
(అ) 5 + 40 + 300 + 5000
(ఆ) 5000 + 300 + 40 + 9
(ఇ) 5 + 300 + 5000 + 9
(ఈ) 5000 + 40 + 300 + 9

(ఔ) ZA, YB, WD , M______ , సిరీస్ ను పూర్తి చేయండి.
(అ) N (ఆ)T (ఇ) Z (ఈ) X

(అం) కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) 1234 (ఆ) 2143
(ఇ) 5432 (ఈ) 4213

(అః) 9, 18, 27,...........45, 54.

E.రామ్ చరణ్ తేజ, 8 వ తరగతి
రుద్రమదేవి బాలల సంఘం
రామగిరి మండలం.



## ఇంగ్లీష్ - వింగ్లీష్

"Can" చేయగలను

"Can" అనేది హెల్పింగ్ వెర్బ్ ఒక పనిని చేయగలిగే సామర్థ్యాన్ని తెలియజేస్తుంది.

**ఉదాహరణ:**

వెళ్లగలను, రాయగలను, చూడగలను, తెలుసుకోగలను, పాడగలను, వినగలను, నేర్చుకోగలను, అనే ఇటువంటి పదముల చివరలో గలను అనే శబ్దం వస్తుంది. ఇటువంటి సందర్భాల్లో "Can" అనే helping verb ఉపయోగిస్తాం.

I can go
I can learn
I can speak
I can tell
I can do
I can make
I can write
I can listen
I can understand
I can read
I can watch
I can complete
I can reach
I can teach
I can move
I can run
I can clean

వాక్యాలను సాధన చేసి మీ మిత్రులతో మాట్లాడడానికి ప్రయత్నించండి.

## కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి

Exercise :

I
You
We
They
She
He
It

Can

go
learn
speak
tell
do
make
write
listen
understand
read
watch
complete
reach
teach
move
run
clean

మీరు ఇలాంటి వాక్యాలు రాయడానికి ప్రయత్నం చేసి చూడండి.



బి.నందిని, 9వ తరగతి, ఆర్.కొత్తపల్లి
శ్రీ సరస్వతి బాలల సంఘం



ఎస్. దీక్ష, 8వ తరగతి,
బాల గంగాధర్ తిలక్ బాలల సంఘం



భార్గవ, 4వ తరగతి
సీతాకోక బాలల సంఘం





ఎన్.తాప్సిక రెడ్డి, 7వ తరగతి, పెనుబోలు
తంగేడు బాలల సంఘం



ధనుష్, ఎర్రంపల్లి
తేనెల బాలల సంఘం



ప్రశంత్ కుమార్. యస్, ఏడు గుర్రాలపల్లి,
మధర్ థెరీసా బాలల సంఘం



బి.జెసిక, 6వ తరగతి, శెషంపల్లి



కె. మైథిలి, 4వ తరగతి,



ఆర్. రేవతి, 6వ తరగతి, శేషాపురం
తాబేలు బాలల సంఘం



ఎన్.యువరాజు, బాల గంగాధర్ బాలల సంఘం



బి.ఆశురేత , 9వ తరగతి, రెడ్డివారిపల్లి



బి.సుబ్రమణ్యం , 8వ తరగతి, అక్కంపల్లి ,
చంద్రాయుడు స్వామి బాలల సంఘం



కె. అక్షర , పెద్దకోడిపల్లి,
అమ్మఒడి బాలల సంఘం



కె.మనదీప్ , 7వ తరగతి, కురుగుండ్ల
జై హనుమాన్ బాలల సంఘం



ఎస్. సృజన, 9వ తరగతి, కుంటిమద్ది
బాల గంగాధర్ తిలక్ బాలల సంఘం



ఇ.వర్షిత ,8వ తరగతి, అక్కంపల్లి,
చంద్రాయుడు బాలల సంఘం



జి.చరణ్ కుమార్, 9వ తరగతి, చెర్లోపల్లి
గాంధీజీ బాలల సంఘం



బి.ఎ. అంకిత, 8వ తరగతి, రొద్దకం పల్లి
చిన్నారి బాలల సంఘం



జి.హర్షవర్ధన్ , 8వ తరగతి, కనుముక్కల



కె. అక్షయ , పెద్దకోడిపల్లి,
అమ్మఒడి బాలల సంఘం



కె.షాలినీ, 8వ తరగతి, గంగినేపల్లి తాండ,



ఎ.గౌతం, 6వ తరగతి, కురబవాండ్లపల్లి,
లిల్లీ బాలల సంఘం







# నేటి మేటి పోషక ఔషధకారిణి – మేడి





## పండుకాని పండు – మేడి పండు
## కీటకారిణి పండు – మేడి

**హలో! చిన్నారి నేస్తం పాఠకులారా!**

నేను మేడి చెట్టును, మోరేసి కుటుంబానికి చెందిన స్థానిక జాతికి చెందుతాను. నన్ను ఆంగ్లములో Cluster Fig, Indian Fig అని, శాస్త్రియంగా ఫైకస్ రెసిమోస అంటారు.

అనేక శాఖలను కల్గియుండి, దాదాపుగా 20 నుంచి 30 మీటర్లు ఎత్తు వరకు పెరిగే ఆకురాల్చే చెట్టును. ఉపరితలం నునుపుగా, ముతక బారిన పొరలుగా మరియు పీచును కల్గియుంటాను.

కొమ్మలు మరియు లేత రెమ్మలు వెంట్రుకలు కల్గియుండి, తెలుపు వర్ణంలో మెత్తగా మెరుస్తూ ఉంటాయి.

నా యొక్క పత్రాలు ముదురు ఆకుపచ్చ రంగులో 5 నుండి 10 సెం. మీ. పొడవుతో అపారమైన సమూహాలుగా పురాతనమైన కణుపుల వద్ద అమరి ఉంటాయి. అదే విధంగా కాండం పైభాగమున వేర్లను కల్గి ఉంటాను.

ప్రతి సంవత్సరం మార్చి మరియు జులై మాసాల మధ్య ఫలాలను అందిస్తాను. ఇవి మొదట ఆకు పచ్చ రంగులో తర్వాత నారింజ పూర్తి పక్వమైన ఫలాలు ముదురు ఎరుపు రంగులో 3-6 సెం.మీ. వ్యాసంతో ఉంటాయి.

వీటి లోపల చిన్ని చిన్ని కీటకాలు ఉన్నప్పటికీ తినటానికి చాలా మధురముగా ఉంటాయి.

నా యొక్క ఫలాలను మెనోరాగియా మరియు హెమోప్టిసిస్ వంటి చికిత్సలకు ,కార్మినేటివ్, రక్తస్రావ నివారణి మరియు కడుపు నొప్పికి ఉపయోగపడుతాయి.

అలాగే కొంత మంది వీటి ఫలాలు మరియు బెరడుతో స్నానము చేయుట వలన కుష్టువ్యాధి నయం అవుతుందని నమ్ముతున్నారు.

నా యొక్క ఫలాలలో పొటాషియం, కాల్షియం, సోడియం మరియు ఐరన్ వంటి మూలకాలు సమృద్ధిగా కలవు. నాలోని ప్రతి భాగము ఔషధ గుణాలు కలిగియుండి, చాలా వ్యాధులకు ఔషధకారిణిగా ఉన్నాను.

నేను కోగిర, కంభాలపల్లి, శ్యాపురం,ముష్టికోవెల, గువ్వలగొందిపల్లి, అక్కంపల్లి, పోలేపల్లి మరియు రామగిరి ప్రాంతాలలో ఉన్న కల్పవల్లి కమ్యూనిటి సంరక్షణ ప్రాంతంలో సహజ సిద్ధంగా పెరుగుచున్నాను.

మన పరిసర ప్రాంతాలలో చాలా రకాల స్థానిక జాతుల మొక్కలు పోషకాలు మరియు ఔషధాలు కల్గి ఉన్నాయి, వాటిని గుర్తించి, సంరక్షిస్తారని ఆశిస్తున్నాను.

పద్యం:

మేడి పండు చూడ మేలిమై యుండు
పొట్ట విప్పి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింకమీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ.



రచన: పాండవ గంగాధర్,
రీసర్చ్ అసోసియేట్,
కల్పవల్లి ప్రోగ్రాం,
టింబక్టు కలెక్టివ్, చెన్నేకొత్తపల్లి.



పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!

చిరునామ : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

the timbaktu collective
life, we celebrate you